RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం , సెప్టెంబర్ 13 , 2026

# 18లోగా పీఆర్సీ 6 డీఏలు ప్రకటించాలి

## తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్

**భద్రాచలం, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):** ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను సెప్టెంబర్ 18లోగా ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలంలో రెండు రోజులుగా నిర్వహించిన తపస్ రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, 317 జీవో బాధితులకు 190 జీవోను వెంటనే అమలు చేయాలని కోరారు. జీవో 25ను సవరించి ప్రాథమిక పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాజశేఖర్ హెచ్చరించారు. సమావేశంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, సంఘం బాధ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికల్లోసానికి, శారీరకద్రత్వాన్ని పెంచుతాయి

## కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాల జిఎంలు

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి)** కొత్తగూడెం ఏరియాలో 2026-27 వార్షిక సంవత్సరంనకు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ నందు శనివారం ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎస్ వెంకటాచారి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ సంయుక్తంగా క్రీడలు కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ లతో ఈ వార్షిక సంవత్సరం లోని క్రీడాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం లు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన ప్రతి విషయంలోనూ పాజిటివ్ థింకింగ్ పెరుగుతుందని తెలిపారు. అందువలన మన వ్యక్తిగత జీవితాలలో ఉన్నత స్థాయిలో ఉండడానికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేయడం జరిగింది. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఎటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించుకోకుండా పాల్గొనాలన్నారు. క్రీడలలో పాల్గొనే ప్రతివారు పాజిటివ్ థింకింగ్ తో పాల్గొనాలని రీజినల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ లో జరుగు క్రీడలలో పాల్గొని కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలకు కీర్తి ప్రతిష్టాలు పెంపుందించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎంలతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సత్తుపల్లి ఏరియా ఏఐటిసి బ్రాండ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.కోటేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం ఏం గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి, డివైపిఎం జి. హరీష్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సందబోయిన శ్రీనివాస్ , జనరల్ కెప్టెన్ రాజశేఖర్, యూనియన్ ప్రతినిధులు, వివిధ క్రీడాల కెప్టెన్స్, క్రీడలలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# 76 జీవోపై ఫలించిన బీజేపీ టౌన్ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ పోరాటం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటన పట్ల హర్షం
- ఈ నెలాఖరులోగా అర్హులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి
- దరఖాస్తు చేసుకోని అర్హులకు మరో అవకాశం కల్పించాలి
- పారదర్శకంగా పట్టాల పంపిణీ చేపట్టాలి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (తెలంగాణ వాణి):** 76 జీవో అమలు చేసి అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు అందించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటానికి ఫలితం లభించిందని బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ అన్నారు. 76 జీవో అమలుపై అసెంబ్లీ సాక్షిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వం తరఫున హామీ ఇవ్వడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఈ నెలాఖరులోగా ఇంటి పట్టాలు అందిస్తామని మంత్రి ప్రకటించడం ప్రజా పోరాట విజయానికి నిదర్శనమని విద్యాసాగర్ పేర్కొన్నారు. ప్రజా సమస్య ఏదైనా బీజేపీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. ఇంటి పట్టాల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గడువులోగా పట్టాలు అందించాలని కోరారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేని అర్హులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టాల పంపిణీ ప్రక్రి యలో స్థానిక ప్రజాప్రతినిధుల జోక్యానికి, చేతివాటానికి తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క పేద కుటుంబం కూడా నష్టపోకుండా పారదర్శకంగా విచారణ చేపట్టి, ఎలాంటి జాప్యం లేకుండా పట్టాల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యాసాగర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నోముల రమేష్, ఆదిముల రాములు, కనుకుంట్ల రాజమొగిలి, కొత్తూరు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కలంకార్ రాజశేఖర్, చంద్రగిరి రమేష్, పట్టణ నాయకులు భాస్కర్ గౌడ్, గిరి, హృదయ్, రాజేష్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.